నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 01, జులై 2024 పేజీలు: 04

## నియోజకవర్గంలో ఘనంగా జీబీఆర్ జన్మదిన వేడుకలు

- జినుకుంట శ్రీ కనకాల మైసమ్మ అమ్మవారిని దర్శించు కున్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే

3



# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతే రారాజు



- పలు సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి రైతన్నలు
- రైతుల సామాజిక సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్ జూన్ 30:

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి రైతు రారాజుగానే బ్రతికే విధంగా మా ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని కోఆపరేటివ్ సహకార బ్యాంకు ఆవరణలో రైతుల సామాజిక సమావేశం సహకార సంఘం అధ్యక్షుడు బాసిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. అనంతరం రైతులను ఉద్దేశించి మిగతా 2లో..





## వికాస్ మంచ్ పోరాటం వల్లే విలీన ప్రక్రియ ప్రారంభం

- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

2

## బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు విడుదల చేయండి

2



# బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు విడుదల చేయండి

మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)–జూన్ 30:

బీ.సీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ బీ.సీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో యువజన సంఘం నాయకులతో కలిసి బీ.సీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ గత ప్రభు త్వం గత మూడు సంవత్సరాలుగా బీ.సీ విద్యార్థుల రి యంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో వి ద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కళాశాల యజమాన్యాలు విద్యార్థులను స్కాలర్షిప్ అండ్ ఫీజు రియంబర్స్మెంట్పై అడ్మిషన్లు చేయించుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా బీ.సీ విద్యార్థుల ఫీజు రీయిం బర్స్మెంట్, స్కాలర్షిప్ రాకపోవడంతో కళాశాల యజమా న్యాలు విద్యార్థులపై పూర్తి ఫీజు చెల్లించాలని ఒత్తిడికి గురి చేస్తున్నారు. కోర్సులు పూర్తయిన విద్యార్థులకు ప్రభుత్వం తరఫున రావాల్సిన బకాయిలు రాకపోవడంతో విద్యార్థుల ని పూర్తి ఫీజు చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకెళ్లాలని విద్యార్థుల పై యాజమాన్యాలు ఒత్తిడి కి గురి చేస్తున్నారన్నారు. గతంలో ప్రతి పేద విద్యార్థి చదువుకునే విధంగా పూర్తి స్కాలర్షిప్ ప్రతి సంవత్సరం ప్రభుత్వమే విడుదల చేసేది గత మూడు సంవత్సరాలుగా బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్. స్కాలర్షిప్ విడుదల కాకపోవడంతో విద్యార్థులు కూలి పనులు చేసుకుంటున్నారన్నారు. అంతే కాక నేడు కళాశాల యజమాన్యాలు బీ.సీ విద్యార్థులను ఫీజు చెల్లిస్తేనే అడ్మిషన్లు తీసుకునే పరిస్థితి నెలకొంది ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లిస్తే ప్రతి పేద విద్యార్థి చదువుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం ఆలోచన చేసి బీ.సీ విద్యార్థులను చదువులకు దూరం కా కుండా చర్యలు తీసుకోవడమే కాక పెండింగ్లో ఉన్నటువం టి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేసి పేద విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాయించి నరసింహ, చిలకల మురళి యాదవ్, మహేశ్వరపు నరేష్, ఎర్రవెల్లి గంగాధర్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం..

– నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

మెదక్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)–జూన్ 30:

మెదక్ మండలం జానకంపల్లి గ్రామానికి చెందిన ఎన్.నర్సింలు ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స కు నిమిత్తం 2,50,000/-(రెండు లక్షల యాభై వేల రూపాయల) ఎల్ఓసిని మరియు బి.సుశీల ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స నిమిత్తం 80,000/-(ఎనభై వేల రూపాయల) ఎల్ఓసిని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అందజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతే రారాజు



(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ..... రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు పకడ్బందీ ప్రణాళికలు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తుంద%శీ% జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పలు గ్రామాల డైరెక్టర్, రైతులు పాల్గొని రైతుల సమస్యల గురించి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉండడం వలన ప్రతి ఒక్కరికి మేలు జరిగే దిశగా ముందుకు వెళ్లాలని పలువురు కోరారు. వివిధ గ్రామాల రైతులు మెజార్టీగా ప్రభుత్వం ప్రతి ఎకరాల ఉన్న రైతులకు మాత్రమే రైతు బంధు ఇచ్చే విధంగా చూడాలని కోరారు. పది ఎకరాల పైబడి ఉన్నవారికి రైతుబంధు ఇస్తే భూస్వాలే మళ్లీ ధనికులుగా ముందు వరుసలో ఉంటారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మరి కొంతమంది రైతులు 20 ఎకరాలు ఒకే రైతు కష్టపడి వ్యవసాయం చేసుకునేవారికి రైతుబంధు ఇవ్వాలని కోరారు. రైతులకు ఇచ్చే బెనిఫిట్స్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి పేద రైతులను ఆదుకోవాలని సందర్భంగా ఎమ్మెల్యేకు రైతులు విన్నవించుకున్నారు. అధిక మొత్తంలో రైతులందరూ 10 ఎకరాల వారికే ప్రభుత్వం బాసటగా నిలిచి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా రైతుల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీ అందరికీ న్యాయం చేసే విధంగా ముందుకు వెళుతుందని రైతులకు భరోసా కల్పించారు. మెజార్టీ రైతుల నిర్ణయాల ప్రకారముతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల రైతుల నుండి దరఖాస్తు రూపంలో సమస్యలు గురించి వివరంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ఆయా గ్రామాల డైరెక్టర్లు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# ఉచిత వైద్య శిబిరం ప్రారంభం..

- భవిష్యత్తులో ఉచిత శిబిరాలు మరెన్నో నిర్వహించాలి

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 30:

పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని, సీఈఓ మధుకర్ నాయక్, ఎమ్మెల్యే శ్రీ గణేష్ లు తెలిపారు. ఆదివారం నియోజకవర్గంలోని 5వ వార్డు వాసవి నగర్ పరిధిలో ఎండో రైట్ మల్టీ స్పెషాలిటీ సెంటర్ ను డాక్టర్ అమిత్ గోయల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్, బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్, సీఈఓ మధుకర్ నాయక్ లు మాట్లాడుతూ... ఉచిత సేవ చేయడం చాలా గొప్ప విషయం అన్నారు .డాక్టర్ అమిత్ గోయల్ ను అభినందించారు. రానున్న రోజుల్లో ఇంకా మరిన్ని ఇలాంటి శిబిరాలు ఏర్పాటుచేసి పేద ప్రజలకు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సతీష్, స్థానిక నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.





# వికాస్ మంచ్ పోరాటం వల్లే విలీన ప్రక్రియ ప్రారంభం

- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 30:

కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసిలో కలిపేందుకు విలీన ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో, కంటోన్మెంట్ వికాస్ మంచ్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం నియోజకవర్గంలోని 4వ వార్డు పికెట్ మహనీయుల విగ్రహాల ముందు జరిగిన సంబరాలకు ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరయ్యారు. వికాస్ మంచ్ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కంటోన్మెంట్ వికాస్ మంచ్ నాయకులు బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకోని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్, వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసిలో విలీనం చేసే ప్రక్రియలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. కేంద్ర రక్షణ శాఖ అధికారులు మంత్రిత్వ శాఖతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు మార్లు చర్చించి విలిన ప్రక్రియకు ముందడుగు పడే విధంగా కృషి చేశారని, ఇది కాంగ్రెస్ విజయమని అన్నారు. కంటోన్మెంట్ ప్రాంతానికి స్వతంత్రం వచ్చినట్లుగా ఉందని, గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఆంక్షలు, సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న కంటోన్మెంట్ కు విముక్తి లభిందని అన్నారు. రెండు మూడు నెలల్లోగా విలీన ప్రక్రియ పూర్తవుతుందన్నారు. హైదరాబాదులో జరుగుతున్న అభివృద్ధి మాదిరిగానే కంటోన్మెంట్లో కూడా అభివృద్ధి జరగనుందని అన్నారు. విలీనానికి ప్రక్రియ పూర్తి అయితే అనేక దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.పి దేవేందర్, శాంసన్ రాజు, వికాస్ మంచు అధ్యక్షుడు గడ్డం ఏబుల్, ప్రభు గుప్తా, అరుణ్ యాదవ్, నాగినేని సరిత, సంతోష్ యాదవ్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బలగం సినిమా నటుడు కర్తానందంకు ఆత్మీయ సత్కారం

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)–జూన్ 30:**

ప్రముఖ త్యాగరాయ గన సభలో ఆదివారము లలిత మ్యూజికల్ ఆర్గనైజేషన్‌లో నిర్వహించిన కార్యక్ర మములో ప్రముఖ నటుడు బలగం చిత్రం కర్తనందం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వల చేసి వారు మాట్లాడుతూ సమాజంలో మనుష ల మధ్య ప్రేమాభిమానం దూరం అవుతున్న సమయం లో బలగం చిత్రం కుటుంబ నేపథ్యంలో  కొనసాగిన చిత్రంలో నేను కూడా ఒక పాత్రను పోషించడం నా అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో త్రినాధరావు మల్లెపూల వెంకట రమణ, టిల్లు రమేష్, మహేశ్వరి, లలిత, చందు, ప్రభాకర శాస్త్రి గాయని గాయకులు పాల్గొని కర్థానందంకి పూల మాల  శాలువాతో సత్కా రం చేయడం జరిగింది. పాత్రి కేయులకు మీడియాకి ధన్యవాదములు మల్లెపూల  వెంకటరమణ తెలిపారు.



## మహానేతను కోల్పోయాం..

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–జూన్ 30:**

రమేష్ రాథోడ్ అకాల మృతి గిరిజనులకు భర్తీ చేయలేని లోటు రమేష్ రాథోడ్ చానా పేద కుటుం బం నుంచి అనేక ఆటుపోట్లను ఎదుర్కొని గిరిజన ముద్దుబిడ్డ అదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ గా శాసనసభ్యులుగా అదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన గొప్ప గిరిజన నేత అయిన అకాల మరణం గిరిజన జాతికి తీరని లోటు నేటి రోజు గిరిజన సంఘాలు ప్రజాసంఘాలు అనేక రాజకీయ పార్టీలు వరంగల్ ఉమ్మడి జిల్లా మొత్తంగా ఆయనకు ఘనమై న నివాళులర్పించడం జరిగింది..లంబాడి ముద్దుబిడ్డ తెలంగాణ విషయమై పార్లమెంట్ లో ఆర్గాళ్ళంగా గారే గర్జించిన లంబాడి నాయకుడు మరణించడం నిజంగా బాధాకరమైన విషయం ఆయనకు ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యం చేకూర్చాలని ప్రార్థిస్తూ ఆయనకు నివాళు లర్పిస్తున్నాము ఈ కార్యక్రమంలో లిమహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ గ, మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్  ,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ,పోరిక ఈశ్వర్ సింగ్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు లంబాడి ఐక్యవేదిక హనుమకొండ డిస్టిక్ కోఆర్డినేటర్ లావిడియరాజు నాయక్  పోరిక వీరన్న నాయక్, సజన్ నాయక్ శ్యామల నాయక్ రామచం ద్రనాయక్ ఉదయ్ సింగ్ నాయక్ జడ్పిటిసి వీరమ్మ పోరిక హరిపిత నాయక్ వెంకట్ లంబాడీ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ భూక్య మోహన్ నాయక్ గుండ్ల సింగారం యువనేత అజ్మీర వెంకటేష్ వీధితోపాటు అనేకమంది పాల్గొని వారికి నివాళులర్పించారు.





# నియోజకవర్గంలో ఘనంగా జీబీఆర్ జన్మదిన వేడుకలు

◆ జినుకుంట శ్రీకనకాల మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్ జూన్ 30:**

అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గువ్వల బాలరాజు జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలోని టీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కేకులు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మండల పరిధిలో జినుకుంట కనకాల మైసమ్మ అమ్మవారి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జిబిఆర్ జన్మదిన వేడుకలు కన్నుల పండుగ నిర్వహించుకున్నారు. అచ్చంపేట పట్టణంలో జన్మదిన సందర్భంగా ప్రధాన రోడ్డు మార్గం జిబిఆర్ఎస్ వాల్ పోస్టర్లు అభిమానులు పెట్టీ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గువ్వల బాలరాజ్ తో పాటు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ అగస్తేశ్వర స్వామి దేవస్థాన సప్తమ వార్షిక కళ్యాణోత్సవం

◆ ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)–జూన్ 30:**

మిర్యాలగూడ మండలం యాద్గార్  పల్లి గ్రామంలో ఈ రోజు జరిగిన శ్రీ శ్రీ శ్రీ శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి పర్వత వర్ధిని సమేత శ్రీ అగస్తేశ్వర స్వామి దేవస్థాన సప్తమ వార్షిక కళ్యాణోత్సవంలో మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దంపతులు భాస్కర్ రావు కి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, పాక్స్ ఛైర్మన్ పాదురీ సంజీవ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ దుండిగాల యాదమ్మ శ్రీనివాస్, మాజీ ఎం.పీ.టీ.సీ జెట్టి లింగయ్య, గ్రామ పార్టీ అద్యక్షులు చిమట ఆంజనేయులు, ఇరగదిండ్ల వెంకన్న, కొండేటి నాగేందర్, కొండేటి రవి, కొండేటి వెంకన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా సరే పదవీ విరమణ పొందాల్సిందే..

– ఆర్టీసీ ఉద్యోగుల పదవి విరమణ మహోత్సవంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్) –చారకొండ వెంకటేష్ జూన్ 30:**

ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా సరే కొంత టైం తర్వాత పదవి విరమణ పొందవలసింది అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆర్టీసీ డిపోలో పనిచేసి ఒకేసారి ఏడుగురు పదవి విరమణ పొందడం పదవి విరమణ పొందడంపై ఆర్టీసీ ఉద్యోగులు పదవి పదవి విరమణ పొందే వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి పదవి విరమణ మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరైనారు. పదవి విరమణ పొందిన పలువురుని శాలువా లతో సత్కరించి వీడ్కోలు తెలిపారు. ఆదివారం అచ్చంపేట ఆర్టీసీ డిపోలో ఒకేసారి ఏ డుగురు రిటైర్డ్ కావడం పట్ల పదవీ విరమణ పొందిన వారికి ఆర్టీసీ డిపో యూనియన్ నాయకులు తరఫున పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల నుండి ఆర్టిసినే నమ్ముకుని ఉద్యోగ రీత్యా చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణాన్ని ముందుకు నెట్టుకొస్తూ...రోజుకు వేలమంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తూ ముందుకు వెళ్తున్న ఆర్టీసీ ఉద్యోగులపై ప్రశంసలు గుర్తించారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని ఆర్టీసీ ఉద్యోగుల జీతాలతో కుటుంబాలను నెట్టుకొ స్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. సుదీర్ఘ ప్రయాణంలో ఆర్టీసీలో పనిచేసి పదవి విరమణ పొందిన ఏడు మందికి ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# బోయినపల్లిలో వరల్డ్‌కప్ విజయోత్సవ సంబురాలు



■ ప్రభుత్వ ఆశ్రమ పాటశాలలో సంబురాలలో పాల్గొన్న జంపన్న ప్రతాప్, పాఠశాల ప్రిన్సిపాల్ లాలూ

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 30:**

భారత క్రికెట్ అభిమానులు ఇండియా వరల్డ్ కప్ ను సొంతం చేసుకోవాలని ఎన్నో ఏండ్లనుంచి ఎదురుచూస్తున్న కళ శనివారం నిజమైందాని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. సౌతాఫ్రికా జట్టుతో జరిగిన టీ20 ప్రపంచ కప్ టోర్నీలో ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా విజయం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా వున్నా భారత క్రికెట్ అభిమానులు సంబురాలు జరుపున్నారని, ఈ క్రమంలో టీ20 ప్రపంచ కప్ టోర్నీలో ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా విజయం సాధించడంతో బోయినపల్లిలో క్రికెట్ అభిమానులు సంబురాలు చేసుకున్నారు. టీమిండియా సాధించిన వరల్డ్ కప్ విజయోత్సవ సంబురాలను ఆదివారం నాడు క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించే జంపన ప్రతాప్ బోయినపల్లి బాపూజీనగర్ లోని ప్రభుత్వ ఆశ్రమ గురుకుల పాటశాల విద్యార్థులతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా హాస్టల్ విద్యార్థులకు మిఠాయిలు, స్పోర్ట్స్ డ్రెస్ లను అందించారు. జరుపుకున్నారు. జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ... ఎంతో కష్టపడి టీ20 వరల్డ్ కప్ ను మరోసారిసొంతం చేసుకున్న టీమిండియా క్రికెట్ జట్టుకు దేశ ప్రజలకు క్రికెట్ అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజులలో టీమిండియా క్రికెట్ జట్టు మరిన్ని విజయాలు సాధించాలని ఆ శిస్తున్నట్లు తెలిపారు. ఆదేవింధంగా రానున్న ప్యారిస్ ఒలింపిక్ క్రీడలలో భారత క్రీడాకారులు అత్యధిక పథకాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాటశాల ఉపాధ్యాయులు, స్థానికులు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 30:**

మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన గుంశావళి రజియా దంపతుల కుమార్తె ఆస్మా ఇటీవలే అకాల మరణం చెందగా, పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గార్ల ఆదేశానుసారం మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి, కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో తొర్రూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్, తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, తొర్రూర్ మహిళా అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, చికాటాయపాలెం గ్రామ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలపై తొర్రూర్ మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ లు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో, స్థానిక అధికారులతో మాట్లాడి గ్రామంలో ఉన్న సమస్యనుపరిష్కారం చేస్తామన్నారు.

## ఎమ్మార్పీఎస్ బోనకల్లు మండల నూతన అధ్యక్షులుగా

# తోటపల్లి చిన్న సైదులు (మాదిగ)

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జూన్ 30:**



బోనకల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నూతన మండల కమిటీ సమావేశానికి కంచర్ల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల ఇంచార్జ్ చిలక నాగరాజు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి గ్రామంలో జులై 7 న గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ పండుగను మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే బాబు జగ్జీవన్ రావుల చిత్రపటాలను స్మరించుకొని జెండా ఆవిష్కరణను మరియు డ్రెస్ కోడ్ (వైట్ షర్ట్ బ్లాక్ పాయింట్) ధరించుకొని మాదిగల ఆత్మ గౌరవ కవాతును నిర్వహించాలని తెలియజేశారు.ఈ సమావేశంలో బోనకల్ మండల ఎంఆర్పిఎస్ నూతన మండల అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరిగింది.

1. తోటపల్లి చిన్న సైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు
2. మర్రికంటి గంగాధర్ మాదిగ ఉపాధ్యక్షులు
3. తాళ్లూరి ప్రకాశం మాదిగ - ప్రధాన కార్యదర్శి
4. పాటిబండ్ల నవీన్ మాదిగ - అధికార ప్రతినిధి
5. వేల్పుల అర్జున్ మాదిగ - కార్యదర్శి ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు తోటపల్లి సాల్మన్ రాజు మాదిగ, కోట చిన్న గురవయ్య మాదిగ. ఎమ్మెస్ ఎఫ్ నాయకులు గద్దల ఉపేందర్, కోట గోపి,కర్లకుంట సుధాకర్, పెరబత్తిని జాషువా, గొల్లమందల రాజేష్, నవీన్,రమేష్, రామారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత నీటి సమస్యకు పరిష్కారం

**- సీఈఓ మధుకర్ నాయక్‌కు, జంపన్న ప్రతాప్ ధన్యవాదాలు తెలిపిన బస్తీ వాసులు**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 30:** కంటోన్మెంట్ ఒకటో వార్డులోని కడక్ పురలో నెలకొన్న కలుషిత నీటి సమస్య ను, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ చొరవతో పరిష్కారం అయింది. గత కొన్ని నెలలుగా కలుషిత నీరు సరఫరా అవుతున్న విష యం జంపన ప్రతాప్ కు స్థానిక ప్రజలు తెలుపగా, తక్షణమే స్పందించి కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో సీఈవో పైప్ లైన్లకు మరమ్మ తులు చేయించారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో నూతనంగా పైప్ లైన్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని జంపన ప్రతాప్, సీఈవో మధుకర్ నాయక్ ను కోరారు. దీంతో సీఈవో నూతన పైపులు ఏర్పాటు చేయించి ఈ సమస్యను పరిష్కరించారు. సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్న జంపన ప్రతాప్‌ను బస్తివాసులు ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫారుక్, సిరాజ్, మౌలా, చోటు, షౌకత్ ఫిరోజ్, అజీజ్, రహమత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## భవాని నగర్ కాలనీ సమస్యలు

# పరిష్కరించండి

- ■ అధ్యక్షుడు రాగిరి మోహన్ రెడ్డి
- ■ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి
- ■ ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన భవాని నగర్ కాలనీవాసులు

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

పరిధిలో ఉన్న భవాని కాలనీ సమస్యలను వెంటనే పరిష్క రించాలని భవానినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షు డు రాగిరి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు కాలనీలో ఉన్న డ్రైనేజీ ,మురుగునీరు సమస్యలను పరిష్కరించాలి అలాగే భవాని నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ చిన్నదిగా ఉండటం వలన కాలనీ వాసులకు సరిపోవడం లేదు అందువలన కమ్యూనిటీ హాల్ పై అదనంగా రెండు అంతస్తులు వేయాలని ఎమ్మెల్యేను కోరారు ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, అశోక్, ఆనంద్ కుమార్, కృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, సురేందర్, టి హెచ్ రాయుడు, శ్రీధర్ రెడ్డి, సత్యనారాయణ, బాపురెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.



# రూ.30లక్షల వ్యయంతో డ్రయినేజీ నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శంకుస్థాపన..

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

నాచారం ఇందిరానగర్ రోడ్ నెంబర్ వన్ మరియు చర్చి గల్లి మసీదు గల్లీలలో సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి , స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచినీటి మరియు డేనేజీ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జలమండలి మేనేజర్ కు సూచించడం జరిగింది డ్రైనేజీ నిర్మాణాలతో ఇందిరానగర్ లో పూర్తిగా డ్రైనేజీ సమస్యలు లేకుండా చేయడం జరిగిందని డ్రైనేజీ పనులు పూర్తి కాగానే సిమెంట్ రోడ్లు కూడా వేయిస్తామని కార్పొరేటర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో బారసా నాయకులు సాయి జన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, టేకులపల్లి రామచంద్రు, భూపాల్ రెడ్డి, దాసరి కర్ణ, ఇందిరానగర్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.